క్లుప్తంగా

గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్ల సమావేశం రేపు

చీమకుర్తి: గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్లు (3 సెంటీమీటర్ల స్లాబులు) సోమవారం బూదవాడలోని యూనియన్ ఆఫీస్ వద్దకు హాజరు కావాలని రామారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు మాత్రమే ఫ్యాక్టరీలను నడుపుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. కంటైనర్ల ద్వారా స్టాకు ఎత్తకుండా సోమవారం నుంచి నిరసన చేస్తున్నట్లు తెలిపారు.

సామాజిక సేవకు ముందుకు రావాలి



మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డ్వామా పీడీ

ఒంగోలు: సామాజిక సేవకు మిక్కిలిగా దాతలు ముందుకు రావాలని డ్వామా పీడీ శీనారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆర్టీసీ బస్టాండులో సుహరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ ప్రయాణీకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సామాజిక స్పృహతో దాతృత్వాన్ని చూపుతూ మిక్కిలిగా ముందుకు రావడం ద్వారా పేదలను సంతోషంగా ఉంచగలుగుతామన్నారు. అనంతరం 5 వేల మందికి ఉపయోగపడేలా ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ ప్రక్రియ ప్రారంభించారు. ఎన్వీ జ్యువెలరీ అధినేత నల్లమల్లి అనిల్ సహకారంతో నిర్వహించారు సుహరి ఫౌండేషన్ అధినేత సాధనాల సురేష్‌బాబు, బండారుపల్లి రవితేజ, దాసరి శ్రీనివాసు, బొడ్డు సురేష్‌బాబు, కళాంజలి సుబ్బారావు, సలీం బాషా, సాధనాల కళ్యాణ్ కుమార్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో వీఆర్‌ఏ మృతి



వీఆర్‌ఏ ప్రసాద్ (ఫైల్)

నాగులుప్పలపాడు: విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ జిల్లా నాయకుడు, నిడమానూరు వీఆర్‌ఏ తిరుపతి ప్రసాద్ శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతి పట్ల మండల రెవెన్యూ సంఘం సంతాపం తెలియజేశారు. ప్రసాద్ మృతదేహానికి తహసీల్దార్ జయలక్ష్మి, వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర నాయకులు బ్రహ్మయ్య, ఎలీషా, ఎఫ్రాలు పూలమాలతో నివాళులర్పించారు.

23న బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం

ఒంగోలు: భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం ఈనెల 23న పొదిలిలో నిర్వహిస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ శివారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు మంజునాథ కళ్యాణ మండపంలో సమావేశం జరుగుతుందన్నారు. పార్టీ బలోపేతానికి అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు.

ప్రకాశం పంతులుకు ఘన నివాళి



వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ప్రకాశంపంతులు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే బాలినేని, ఇన్‌చార్జి మేయర్ వేమూరి సూర్యనారాయణ



మద్దిపాడు: నివాళులర్పిస్తున్న ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, మండవ అప్పారావు

ఒంగోలు: ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 66వ వర్ధంతి పురస్కరించుకుని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు బాలినేని శ్రీనివాసరెడ్డి ఘన నివాళులర్పించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక లాయరుపేట సాయిబాబా ఆలయం ఎదురుగా బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయన ఆశయాల సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మంగమూరు రోడ్డుకు ప్రకాశం రోడ్డుగా మున్సిపల్ పాలకవర్గంలో అనుమతి లభించిందని, త్వరలోనే ఆర్చి నిర్మాణం, సుందరమైన రోడ్డుగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శంకర శాండిల్య మాట్లాడారు. బ్రాహ్మణ సేమితి నాయకులు మహంకాళి వెంకట శేషయ్య, నగర ఇన్‌చార్జి మేయర్ వేమూరి సూర్యనారాయణ, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, మేదర కార్పొరేషన్ చైర్మన్ కేతా లలిత నాంచారమ్మ, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోలి తిరుపతిరావు, తమ్మినేని మాధవి, గంటా రామానాయుడు, షేక్ మీరావలి, కావూరి సుశీల, వర్దుశేషయ్య, చింతగుంట్ల సువర్ణ, దాసరి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడు: ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని సమావేశ మందిరంలో ఎంపీపీ వాకా అరుణకోటి రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మండవ అప్పారావు పలువురు నాయకులతో కలిసి నివాళులర్పించారు. బ్రిటిష్ సేనలకు ఎదురు నిలిచి గుండె చూపిన ధీరుడు టంగుటూరి ప్రకాశం పంతులు అని కీర్తించారు. గట్టినేని అయ్యన్న, వెంకటాద్రి, గుడ్డపాతల రవి, బాల చంద్రమౌళి, మద్దా లక్ష్మీనారాయణ, మేకల కష్టారెడ్డి, పిట్టల అంజనేయులు నాగమల్లీశ్వరి, సన్నపురెడ్డి రమణమ్మ,బొమ్మల రామాంజనేయులు, సింగయ్య, పిచ్చిరాజు, చిన్న అప్పయ్య, ప్రసన్న పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



టూవీలర్, ఐస్ బాక్స్ తాళం చెవి అందిస్తున్న బాలినేని

ఒంగోలు రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తోందని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మత్స్యకారులకు అనేక పథకాలు ప్రవేశపెట్టి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలు మత్స్యశాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చేపల వేట కోసం బోటు ఇంజన్, వలలు, త్రీవీలర్ ఆటో, టూవీలర్ మోపెడ్ విత్ ఐస్‌బాక్స్ 3 అందజేశారు. శనివారం ఒంగోలు ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఉదయం 9 గంటలకు ఏర్పాటు చేసిన ఒంగోలు నియోజకవర్గ మత్స్యకారులకు వివిధ పథకాల ద్వారా అందజేశారు. బాలినేని శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ దినేష్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్న కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఆవుల చంద్రశేఖర్‌రెడ్డి జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ళ రవింద్రారెడ్డి, ఒంగోలు ఎంపీపీ పల్లపోలు మల్లికార్జునరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస రెడ్డి, ఒంగోలు మండల తహసీల్దార్ పసుపులేటి మురళి, ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ రవికుమార్, పిషరీస్ ఎఫ్‌డీవో ఆశాలత పాల్గొన్నారు. జిల్లా మత్స్యశాఖ అధికారి ఆవుల చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా అగ్రికల్చర్ బోర్డు చైర్మన్ ఆళ్ళ రవీంద్రారెడ్డి, ఎంపీపీ మల్లికార్జున రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ మురళి మాట్లాడారు. ఇదే ప్రాంగణంలో వికలాంగుల సంక్షేమ శాఖ అధికారిని అర్చన ఆధ్వర్యంలో 10 మంది దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్ళను అందజేశారు.

చుండూరి పెట్రోలు బంక్‌ను ప్రారంభించిన బాలినేని



పెట్రోల్ బంకును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలినేని



చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు: స్థానిక పాత బైపాస్‌లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదురుగా చుండూరి పెట్రోలు బంక్‌కును మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి శనివారం ప్రారంభించారు. ఆయనకు పెట్రోలు బంకు యాజమాన్యం భక్తవత్సలరెడ్డి, చుండూరి శ్రీనివాసులు తదితరులు ఘన స్వాగతం పలికారు. బాలినేని కారుకు డీజిల్ కొట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెట్రోలు బంకు దినదినాభివృద్ధి చెందాలని, వినియోగదారుల విశ్వాసాన్ని చూరగొంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. హెచ్‌పీ కంపెనీ రీజనల్ మేనేజర్ భాస్కరరెడ్డి మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన, కచ్చితమైన ఇంధనాన్ని అందించడంతోపాటు 24 గంటలు వాహనదారులకు సేవలు అందించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, ఇన్‌చార్జి మేయర్ వేమూరి సూర్యనారాయణ, డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, చుండూరి శ్రీనివాసులు, చుండూరి రవి, వీఆర్‌సీ రెడ్డి, పటాపంజుల అశోక్, పులుగు అక్కిరెడ్డి, దుంపా చెంచిరెడ్డి, ఆర్ఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన బాలినేని

ఒంగోలు రూరల్: త్రోవగుంట హైవే లోని ముక్తినూతలపాడు జంక్షన్ వద్ద వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రాయపాటి అంకయ్య ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. బాలినేని మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వైఎస్సార్ సీపీ రూరల్ కన్వీనర్ అయిన రాయపాటి అంకయ్య చలివేంద్రాన్ని నెలకొల్పుతున్నారని అన్నారు. రాయపాటి అంకయ్య ఆయన సోదరుడు పారిశ్రామికవేత్త రాయపాటి వెంకటేశ్వర్లు క్రమం తప్పకుండా అందిస్తూ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రెండో డివిజన్ అయిన ముక్తినూతలపాడు, కేశవరాజుకుంట ప్రాంతాల్లో త్వరలో గడప గడపకు కార్యక్రమం చేపట్టనున్నట్లు ముఖ్యంగా అనివార్య కారణాల వలన రేషన్ కార్డు, ప్రభుత్వ పథకాలు పొందలేకపోయిన వారి జాబితాను తయారు చేసి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసిన ఎన్ని రాజకీయాలు, కుతంత్రాలు చేసిన రానున్నది వైఎస్ జగన్ మోహన్ రెడ్డేనని 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల అభీష్టం మేరకు ముఖ్యమంత్రి కానున్నారని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి ఏదో ఒక సాయం తనవంతు కృషి చేసి పథకాలు అందేలా చేస్తానని డ్రైనేజ్ సమస్య, రోడ్ల సమస్య వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోనున్నట్లు ఈ మేరకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన కన్వీనర్ రాయపాటి అంకయ్య, పారిశ్రామికవేత్త రాయపాటి వెంకటేశ్వర్లు అభినందనీయులని నాయకులకు, కార్యకర్తలకు తన అభినందలను తెలియజేస్తున్నట్లు తెలిపారు.

మన ఊరు.. మన ఎమ్మెల్యే పోస్టర్ల ఆవిష్కరణ



వాల్‌పోస్టరు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, అప్పారావు



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దుంపా చెంచిరెడ్డి



మద్దిరాలపాడులో వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

చీమకుర్తి: నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఈనెల 21 నుంచి మన ఊరు-మన ఎమ్మెల్యే పేరుతో ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు నిర్వహిస్తున్న కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కార్యాలయం నుంచి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఫేజ్-1లో ఈనెల 21న నాగులుప్పలపాడు మండలం మాచవరంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 22న ముప్పాళ్ళ, 23న తిమ్మసముద్రం, 24న మద్దిపాడు మండలం మల్లవరం, 25న సంతనూతలపాడు మండలం గురవారెడ్డిపాలెంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి నిర్వహించనున్న మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంతనూతలపాడు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సంతనూతలపాడులో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. తొలుత స్థానిక ఆలయంలో పూజలు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ దర్శి నాగమణి, దుంపా యలమందారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మద్దిపాడు: మన ఊరు మన ఎమ్మెల్యే వాల్‌పోస్టర్లను ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, మండల కన్వీనర్ మండవ అప్పారావు స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. శుక్రవారం ఉదయం మండల కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో కార్యక్రమం జరిగింది. సీనియర్ నాయకులు గట్టినేని అయ్యన్న, పిట్టల ఆంజనేయులు, వెంకటాద్రి, గుడ్డపాతల రవి, మేకల కృష్ణారెడ్డి, మండవ బాల చంద్రమౌళి, మద్దాలక్ష్మీనారాయణ, సింగయ్య, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంట్రావు చిన్న అప్పయ్య, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బెజవాడరాము, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నారా సుబ్బారెడ్డి నాగమల్లీశ్వరి, రామాంజనేయులు, రావూరి ప్రసన్న, రమణమ్మ అశోక్ రెడ్డి, మద్దిపాడు సర్పంచ్ మద్దిరాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ అన్నారు. మాచవరం గ్రామంలో వాల్ పోస్టరును శివాలయంలో ఆవిష్కరించారు. నలమలపు కృష్ణారెడ్డి, కొలకలూరి విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ మల్లెల జాన్సన్, ఎంపీటీసీ సంతోష్ నాయకులు కాట్రగడ్డ శ్రీను, పూజల చంద్రయ్య, గండు వెంకట్రావు, ఏరిచర్ల యోహను, రామస్వామి, గండు హరిబాబు, కోడె సుబ్బయ్య పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్ విభాగాలకు సంబంధించి నిబంధనలు ఉల్లంఘన జరగకుండా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ హెచ్చరించారు. శనివారం ప్రకాశం భవనంలో జిల్లాలోని నగర పంచాయతీలు, మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలతో సమావేశం నిర్వహించారు. పన్నుల లక్ష్యం మేరకు వసూలు చేయాలని సూచించారు. అనధికార లే అవుట్‌లను గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములకు ఎట్టి పరిస్థితుల్లోను పొజిషన్ సర్టిఫికెట్‌లు ఇవ్వద్దని స్పష్టం చేశారు. మున్సిపాలిటీల పరిధిలో భూములను డ్రోన్‌ల ద్వారా సర్వే చేయాలన్నారు. నీటి సరఫరాకు ప్రత్యేక కాల్ సెంటర్‌లు ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజనల్ డైరెక్టర్ జి. శ్రీనివాసరావు, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆర్‌డీ మధుకుమార్, ఓఎంసీ కమిషనర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశ పరీక్షకు 978 మంది గైర్హాజరు

ఒంగోలు: గురుకుల ప్రవేశాలకు సంబంధించి శనివారం ఒంగోలులో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 5వ తరగతిలో ప్రవేశాలకు ఉదయం జరిగిన ప్రవేశ పరీక్షకు 1747 మందికిగాను 1397 మంది మాత్రమే హాజరయ్యారు. ఏపీఆర్‌జేసీ, ఏపీ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ ప్రవేశాలకు సంబంధించి సాయంత్రం జరిగిన ప్రవేశ పరీక్షకు 3701 మందికిగాను 3073 మంది హాజరయ్యారు. ఉదయం, సాయంత్రం జరిగిన పరీక్షల్లో 978 మంది గైర్హాజరైనట్లు డీఈవో పి.రమేష్ తెలిపారు.

27న 'ఎన్టీఆర్ శత జయంతి వేళ' గ్రంథావిష్కరణ

ఒంగోలు టౌన్: నందమూరి తారక రామారావు శత జయంతిని పురస్కరించుకొని ఈనెల 27న 100 మంది కవుల కవిత్వంతో ప్రచురించిన ఎన్టీఆర్ శత జయంతి వేళ- శత కవితా హేల గ్రంథావిష్కరణ జరుగుతుందని ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు ఈదర హరిబాబు తెలిపారు. శనివారం రమ్య ఇన్ హోటల్‌లో నిర్వహించి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లూరి వెంకటేశ్వర్లు పుస్తకాన్ని ఆవిష్కరిస్తారన్నారు. మహానటుడికి నివాళి అర్పించాలని కోరారు.

ప్రభుత్వ పథకాలు అందించాలి

ఒంగోలు రూరల్: మండలంలోని అన్ని వర్గాలకు పథకాలు అమలయ్యేల పనిచేయాలని ఒంగోలు ఎంపీపీ పల్లపోలు మల్లికార్జునరెడ్డి అన్నారు. ఒంగోలు ఎంపీడీవో సమావేశ మందిరంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలన్నారు. ఏఈ చెన్నారెడ్డి మాట్లాడుతూ స్తంభాల ఏర్పాటు, కండెన్సర్ల మార్పు జరుగుతోందన్నారు. తహసీల్దార్ పసుపులేటి మురళి, మెడికల్ ఆఫీసర్ డా. ఎస్.వాణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వలి, సీడీపీవో రాజకుమారి, ఏఈపీఆర్ శేషగిరి, మత్స్య శాఖ ఆశ, వ్యవసాయ శాఖ కిషోర్, ఉద్యాయన వన శాఖ ప్రత్యూష పాల్గొన్నారు.

పరీక్షలు పూర్తి పారదర్శకంగా నిర్వహించాలి

ఒంగోలు: ఇంటర్మీడియెట్ అడ్వాన్స్, సప్లిమెంటరీ పరీక్షలను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని ఇంటర్మీడియెట్ ఆర్‌జేడీ వీవీ సుబ్బారావు ఆదేశించారు. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లలో భాగంగా స్థానిక ఏకేవీకే కాలేజీ ఆవరణలో శనివారం చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, అదనపు డిపార్టుమెంటల్ ఆఫీసర్లు, కస్టోడియన్లు, స్క్వాడ్ బృందాలతో ఆయన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వేసవి దృష్ట్యా తాగునీరు, ఇతర మౌలిక వసతుల కల్పన పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఆర్‌ఐవో సైమన్ విక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 72 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 21,210 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 11,019 మంది హాజరవుతారన్నారు. ఉదయం 9 గంటలకు మొదటి సంవత్సరం, 2.30 నుంచి ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు నిర్వహిస్తారని తెలిపారు. డీఈసీ సభ్యులు స్వరూపారాణి, పి.రమణారెడ్డి, ఎస్‌వీ సత్యన్నారాయణ, పాండురంగ విఠల్, కదిరి నాగేశ్వరరావు, బల్క్ ఇన్‌చార్జి తారావాణి తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

ఒంగోలు సబర్బన్: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించటమే తమ లక్ష్యమని ఎస్‌బీఐ అమరావతి సర్కిల్ జనరల్ మేనేజర్ ఓం నారాయణ శర్మ పేర్కొన్నారు. ఒంగోలు నగరంలోని దక్షిణ బైపాస్‌లో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన రిటైల్ ఎసెట్స్ సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్‌ను (ఆర్ఏసీపీసీ) ఆయన ప్రారంభించారు. గుంటూరు జోన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ దినేష్ గులాటీతో కలిసి మాట్లారు. క్రెడిట్ స్కోరు ఉన్న ఖాతాదారులకు వడ్డీలో రాయితీ కూడా అందిస్తున్నామన్నారు. ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ ఎస్.సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పీటీ.వెంకట్రావు, ఆర్ఏసీపీసీ చీఫ్ మేనేజర్లు మాలకొండయ్య, రవికుమార్, తదితర అధికారులు పాల్గొన్నారు.

పల్నాటి వీరచరిత్ర పుస్తకావిష్కరణ

ఒంగోలు టౌన్: సీవీఎన్ రీడింగ్ రూంలో శనివారం సాయంత్రం దర్శాసి చిరంజీవి రచించిన పల్నాటి వీర చరిత్ర పుస్తకావిష్కరణ ఘనంగా జరిగింది. కళా మండలి అధ్యక్షుడు డాక్టర్ నూనె అంకమ రావు సభాసంచాలకుడిగా వ్యవహరించగా నరసం రాష్ట్ర అధ్యక్షురాలు తెళ్ల అరుణ అధ్యక్షత వహించారు. పల్నాటి వీరుల చరిత్రను, ఆనాటి పరిస్థితులను రచయిత చక్కగా విశ్లేషించారని కృష్ణా జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ జీవి పూర్ణచంద్ అన్నారు. వక్రీకరించడానికి ఆస్కారం లేనిదే చరిత్ర అని హైదారాబాద్ ఉర్దూ యునివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ జీవి రత్నాకర్ అన్నారు. అనంతరం జీవి రత్నాకర్, తేళ్ల అరుణ, కిన్నెర సింహాద్రిలను వీర పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. ఈశ్వర గోపాల రావు, పిన్ని వెంకటేశ్వర్లు, యువి రత్నం, రాధికా రత్నం, బి. రామారావు, మొగలి దేవ, ఎస్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసనగా ర్యాలీ



క్యాండిల్ ర్యాలీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

- అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్

ఒంగోలు: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు పేదల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని, ఇటువంటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గోలి తిరుపతి రావు పేర్కొన్నారు. సెంటు భూమి శ్మశానంలో సమాధి కట్టుకోవడానికా అంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలకు అర్థం ఏమిటన్నారు. ఇంజినీర్లు సైతం పక్కాగా ప్లాన్ రూపొందించి అందులోనే ఒక హాలు, బెడ్ రూము, కిచెన్, బాత్ రూముతోపాటుపై అంతస్తు నిర్మించుకునేందుకు మెట్లు సౌకర్యం కూడా చూపించారన్నారు. తక్షణమే చంద్రబాబు తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ సెల్ మాజీ అధ్యక్షులు కటారి శంకర్ మాట్లాడుతూ ఇటువంటి వ్యక్తులకు గుణపాఠం చెప్పాలంటే 2024 ఎన్నికల్లో ఓటు ద్వారా మాత్రమే సాధ్యమని పిలుపునిచ్చారు. ఒడా చైర్మన్ సింగరాజు మీనా వెంకట్రావు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తమ్మినేని మాధవి ఆ వ్యాఖ్యలను ఖండించారు. ఈ క్యాండిల్ ర్యాలీ స్థానిక చర్చి సెంటర్ వైఎస్సార్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమై హెచ్‌సీఎం సెంటర్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద ముగిసింది. డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి, కార్పొరేటర్లు యనమల నాగరాజు, చింతపల్లి గోపి, వైఎస్సార్ సీపీ నాయకులు గొర్రెపాటి శ్రీనివాసరావు, కేవీ రమణారెడ్డి, వై.వెంకటేశ్వరరావు, సయ్యద్ జలీల్, మీరావలి, నాగూర్, నరాల రమణారెడ్డి, మట్టే రాఘవ, గోవర్ధన్ రెడ్డి, దామరాజు క్రాంతికుమార్, చింతగుంట్ల సువర్ణ, బడుగు కోటేశ్వరరావు, వెన్నపూస వెంకటరెడ్డి, పెద్దిరెడ్డి భాస్కర రెడ్డి, రాజేశ్వరి పాల్గొన్నారు.

బాలుకి క్రిస్టియన్ యూనివర్శిటీ డాక్టరేట్

ఒంగోలు టౌన్: నగరానికి చెందిన మహా ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు, ఎన్వీఆర్ జ్యూయలర్స్ అధినేత నల్లమల్లి బాలుకి హోలీ క్రిస్టియన్ యూనివర్శిటీ డాక్టరేట్ అందజేసింది. శనివారం సికింద్రబాద్‌లోని యూనివర్శిటీలో జరిగిన కార్యక్రమంలో బిషప్ ఆనంద్ కుమార్, బిషప్ శామ్యూల్ జార్జిలు చేతుల మీదుగా అందుకున్నారు. నిరంతరాయంగా అందిస్తున్న సేవలకు ప్రదానం చేశారు. పలువురు అభినందించారు.